జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం15 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10



## ప్రజలకు పాలేవో.. నీళ్లేవో తెలిసింది

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి





# ప్రజలందరి దేవుడు..

# అంబేద్కర్

- అంబేద్కర్ కృషితోనే ప్రజలందరికీ రాజ్యాధికార దక్కింది
- రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ నాయకత్వం లో పోరాడాలి
  కోదాడ ఎమ్మెల్యే పద్మావతి
- మాదిగ సంఘాల ఐక్యవేదిక కోదాడ ఆధ్వర్యంలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి

**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** దేశ ప్రజలందరికీ రాజ్యాధికారం హక్కు కల్పించిన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మాదిగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కులాలు ,మతాలు, వర్గాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు దేశ ప్రజలందరికీ అందేలా రాజ్యాంగం రచించిన మహానేత అంబేద్కర్ అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం

## సూర్యాపేట జిల్లా లో నారాయణ ఒలంపియాడ్ స్కూల్ ప్రారంభం



**- చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకై నారాయణ ఒలంపియాడ్ స్కూల్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):**మహానగరాలకు మాత్రమే పరిమితమైన నారాయణ ఒలంపియాడ్ విద్యను సూర్యాపేట జిల్లా ప్రజలకు చేరువ చేసేందుకు తల్లిదండ్రుల కోరిక మేరకు నారాయణ ఒలంపియాడ్ ప్రారంభించడం జరిగిందని నారాయణ విద్యాసంస్థల జిఎం గోపాల్ రెడ్డి డీజీఎం వెంకటరమణారెడ్డి,ఏజీఎం గుత్తి కొండ రమేష్ రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన నారాయణ ఒలంపియాడ్ పాఠశాలను సోమవారం ఘనంగా ప్రారంభించి మాట్లాడారు.చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు నారాయణ విద్యాసంస్థల్లో

## అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
డీసీపీ ఆకాంక్ష్ యాదవ్
మైనారిటీ యువ నాయకులు ఇల్యాస్ మొహమ్మద్

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదైన

# నడిగూడెం చిన్నారి



**నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** నడిగూడెం గ్రామ పూజారి వారణాసి మురళీ మోహన శర్మ మనవరాలు లక్ష్మీనారాయణ, స్రవంతిల కుమార్తె అవిజ్ఞ అరుదైన రికార్డు సాధించారు. రవీంద్రభారతిలో ఈ నెల 12న నిర్వహించిన అన్నమాచార్య కీర్తనల ప్రదర్శనలో 108 పాటలను 18 నిమిషాల్లో ప్రదర్శించిన పోటీల్లో పాల్గొని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందారు. అరుదైన రికార్డు సాధించిన చిన్నారి అవిజ్ఞ ను పలువురు అభినందించారు.

## రక్తదాన శిబిరం అభినందనీయం ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 14, ( ప్రజా జ్యోతి):** రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయ మని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్( ప్రెస్ క్లబ్) ,కేయంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్ ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని



# గాలివాన బీభత్సానికి నేలకొరిగిన చెట్లు

**గాలివాన బీభత్సానికి తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులు**
**మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలో ఆదివారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. చెట్లు విద్యుత్ స్తంభాలు చాలా వరకు నేలకొరిగాయి. ఇప్పటికే అనేక కారణాలతో దిగుబడి తగ్గి తీవ్రంగా నష్టపోతున్న మామిడి రైతుకు ములిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు మామిడికాయ పంట పూర్తిగా నేల రాలడమే కాకుండా మామిడి చెట్లు వేళ్లతో సహా నేలకు ఒరిగాయి. వరి వేసిన రైతులు తీరా కోతకు వచ్చిన సమయంలో పైరు మొత్తం నేలకొరిగింది. పంట చేతికి వచ్చే దశలో రైతులకు తీరని నష్టం జరిగింది. ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఘనంగా బాబా షాహెబ్ అంబేద్కర్ 134 వ జన్మదిన వేడుకలు



**మఠంపల్లి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డా "బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మఠంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ కమిటీ మండల అధ్యక్షుడు ఏసుమల్ల రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు పాల్గొన్నారు. తదనంతరం వారు మాట్లాడుతూ అలుపెరుగని దీరుడు వెనకబడిన వర్గాలకై అణగారిన జీవితాలు రూపు మార్చడానికి బడుగు బలహీన జాతులకోసం ఎనలేని సేవ చేశారని మనకు రాజ్యాంగం రాశారని ఆయన ఆశయాలు నేటి యువత ఆచరించాలి అని ఈ సందర్భంగా మాట్లాడారు. అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బచ్చలకురి బాబు,మాజీ సర్పంచ్ కొత్తపల్లి కృపానందం,పిఎసిఎస్ మాజీ చైర్మన్ దైద రాయులు,ఎల్హెచ్పిఎస్ జాతీయ ఉపా ధ్యక్షు లు బానోతు వెంకట్రాం నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మాలోతు నాగు నాయక్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వస్కుల రామయ్య,బిజెపి మండల అధ్యక్షుడు శివ,మాజీ ఎంపిటిసిలు కటికల ప్రభుదాస్,సామేలు,ఎస్సీ సెల్ నియోజ కవర్గ అధ్యక్షుడు కుక్కల నాగరాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతం గి జోజి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి శౌరి,మాజీ ఉపసర్పంచ్ జాల కిరణ్ యాదవ్,గ్రంథాలయం మాజీ చైర్మన్ రామారావు,ప్రెస్ క్లబ్ అధికార ప్రతినిధి మాలోతు రవీందర్ నాయక్, టిడిపి మండల అధ్యక్షుడు బానోతు నాగేశ్వం రావు,ఎమ్మార్పీఎస్ నాయకులు దేవప్పంగు ప్రసాద్,రావిరాల లింగయ్య,రమావత్ రవీందర్ నాయక్,చారి,తదితరలు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులు

**- రాజ్యాంగాన్ని మార్చాలని చూసే మనువాదుల్లారా ఖబర్దార్**

**- జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్**



**భువనగిరి,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా,నిర్వహించిన ర్యాలీ లో,ఎస్సి,ఎస్టీ బీసీ మైనారిటీ లతో కలిసి పాల్గొనడం జరిగింది. అనంతరం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ,యాదాద్రి భువనగిరి జిల్లా,అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులు నాయకుల తో కలిసి,అంబేద్కర్ విగ్రహానికి పూలదండ,వేసి ఘనంగా నివాళులర్పించడంజరిగింది. ఈసందర్భంగా,ఇంతియాజ్ మాట్లాడుతూ,డా,బీఆర్ అంబేద్కర్ అంటరాని వారుగా పరిగణించబడే పేద కుటుం బంలో పుట్టినా ఎదురు చూపులు,కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన, అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారని,అదే విధంగా ప్రపంచం లోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని భారత దేశానికి అందించారని అన్నారు. ఉన్నతాధికార హోదాలు, ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించ డానికి, చట్టం, ముందు అందరూసమానులేనని చాటడానికి,అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. తర తరాలుగా, మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగామహిళలను విచక్షణకు అవమానాలకు, అన్యాయానికి అత్యాచా రాలకు,గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందించారన్నారు. అలాగే ఆర్ఎస్ఎస్,బిజెపి లాంటి దుష్ట శక్తులు మనువాదులు భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని దీనిని, ఎస్సీ ఎస్టీ,బీసీ, మైనారిటీలు ఏకమై అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు,ఎండీ అమీన్ మెమన్,ఎండీ సిరాజ్, ఎండీ గయాజ్,ఎండీ ఇస్తియాక్ ఎండీ రాషెద్,దళిత నాయకులు నాగారం శంకర్,మాజీ కౌన్సిలర్ దేవరకొండ నర్సింహా చారి ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరి దేవుడు అంబేద్కర్

- అంబేద్కర్ కృషితోనే ప్రజలందరికీ రాజ్యాధికార దక్కింది
- రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ నాయకత్వం లో పోరాడాలి... కోదాడ ఎమ్మెల్యే పద్మావతి
- మాదిగ సంఘాల ఐక్యవేదిక కోదాడ ఆధ్వర్యంలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి





**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** దేశ ప్రజలందరికీ రాజ్యాధికారం హక్కు కల్పించిన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మాదిగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కులాలు ,మతాలు, వర్గాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు దేశ ప్రజలందరికీ అందేలా రాజ్యాంగం రచించిన మహానేత అంబేద్కర్ అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం ఆధారంగానే పరిపాలన జరిగిందని ఇటీవల అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ కేంద్రంలో పరిపాలన కొనసాగుతుందని తమ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో ఎదుర్కొంటామన్నారు. అంబేద్కర్ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ మంచి రాజ్యాంగం రాశారని ఆ రాజ్యాంగాన్ని పాటిస్తేనే ఆయనకు ఘనమైన నివాళులు అందుతాయి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీ కుల గణన లకు కృషి చేశారని వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమానికి పార్టీలకతీతంగా ముందుకు వచ్చి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. కోదాడ అంబేద్కర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ కు నిధులు మంజూరు చేయాలని దళిత ఐక్యవేదిక నాయకులు కోరగా అంచనాలు వేయించి సిద్ధం చేస్తే వెంటనే మంజూరు చేస్తానన్నారు. మున్సిపాలిటీలో తొలగించిన కామాటీలను తిరిగి తీసుకునేందుకు రాష్ట్ర సచివాలయంలో అధికారులతో మాట్లాడుతున్నారని త్వరలో తీసుకునేందుకు కృషి చేస్తానన్నారు. కోదాడలో బస్టాండ్ నిర్మాణానికి చిలుకూరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఆకుపాములలో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయడంతో పాటు కోదాడలో అండర్ డ్రైనేజీ సిస్టం నిర్మాణానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 450 కోట్లు మంజూరు చేయించారని వెల్లడించారు. ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. సభాధ్యక్షులు చింత బాబు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, కంభంపాటి శ్రీను, గంధం యాదగిరి, కత్తి వెంకటేశ్వర్లు, చీమ శ్రీను, గంధం పాండు, పంది తిరపయ్య, గంధం బంగారు, నెమ్మది సురేష్, పిడమర్తి బాబురావు, ఎర్పుల చిన్ని, పారా సీతయ్య,వంటిపులి వెంకటేష్ కుడుముల లక్ష్మీనారాయణ, గాలి శ్రీనివాస్ నాయుడు, పైడిమరి సత్తిబాబు, ఓరుగంటి ప్రభాకర్, వంగవీటి శ్రీనివాస్,యలమర్తి రాము, కర్ల విజయరావు , ఏపూరి సత్యరాజు, సోమపంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మఠంపల్లి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం లాలితండ గ్రామంలో భూక్య బాలు నాయక్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అణగారిన వర్గాల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల దేవుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి బాలు నాయక్ మాట్లాడుతూ దళిత పీడిత వర్గాల కోసం ఎంతో శ్రమించి చీకట్లో ఉన్న వెనకబడిన కులాల కోసం వాళ్ల అభివృద్ధి కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఎన్నో చట్టాలు తీసుకొచ్చి,ఓటు హక్కు కల్పించి గౌరప్రమైన హోదను కల్పించినారు. రాబోయే రోజులలో లాలితండా గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట చేసి అతని ఆశయాలను సాధించే దిశగా ముందుకు ప్రయాణించాలని ఈ సందర్భంగా చెప్పారు. కార్యక్రమం అనంతరం ఈ జయంతి సందర్భంగా స్వీట్లు,చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో శంకర్ నాయక్,రవీందర్ నాయక్ గోపీనాయక్, నరసింహ,సుక్య నాయక్, వెంకటేష్,నాగరాజు,వినోద్ నాయక్,సైదులు,బాలు నాయక్,రాంబాబు,హనుమా, వెంకటేశ్వర్లు, గణేష్,నర్సి, మహిళలు యువకులు పాల్గొనడం జరిగింది.



# బాబాసాహెబ్ అనుసరించిన ఆశయాలు, కార్యాచరణ మహోన్నతమైనవి

**-డా. బీఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు**

**-భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు..**

**రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కెసిఆర్ దే...**

**ఘన నివాళి అర్పించిన మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్..**



**దేవరకొండ, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి )** అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కొనియాడారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......కుల వివక్షకు తావులేకుండా అత్యున్నత విలువలతో కూడిన లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు బాబాసాహెబ్ అనుసరించిన ఆశయాలు, కార్యాచరణ మహోన్నతమైనవని అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగబద్దంగా సాధ్యమైందని తెలిపారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను డా.అంబేద్కర్ స్ఫూర్తితోనే కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేసిందని గుర్తు చేశారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసి, సబ్బండ వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం కేసీఆర్ సర్కార్ ప్రాధాన్యతాక్రమంలో అమలు చేసిందని ఆర్థిక సామాజిక విధానాలలో బాబాసాహెబ్ ఆశయాలు ఇమిడి ఉన్నాయని తెలిపారు. దళితుల అభివృద్ధికోసం వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రత్యేక ప్రగతినిధి ( ఎస్సీ సబ్ ప్లాన్) చట్టాన్ని కేసీఆర్ సర్కార్ ఏర్పాటు చేసిందన్నారు. దళిత పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి కేసీఆర్ సర్కార్ అమలు చేసిన టీఎస్ ప్రైడ్ కార్యక్రమం సత్ఫలితాలను ఇచ్చిందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు నెలకొల్పే దళిత పారిశ్రామిక వేత్తలకు కేసీఆర్ సర్కార్ పావలా వడ్డీకే రుణాలందించిందని అన్నారు. కేసీఆర్ సర్కార్ ఎస్సీ, ఎస్టీల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ సర్కార్ దళితుల పక్షపాతి అన్నారు. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును కేసీఆర్ సర్కార్ పెట్టిందని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం పాటుపడి దేశానికే దిక్సూచిగా మారిందని ఆయన తెలిపారు. భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని ఆయన పేర్కొన్నారు.ముందుచూపుతో బాబా సాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని అయన పునరుద్ఘాటించారు.అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ తొలి ప్రభుత్వం, దళిత బంధు సహా పలు పథకాల రూపంలో అమలు చేసిందని అయన తెలిపారు.హైదరాబాద్ నగరంలో హుస్సేన్ సాగర్ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేసీఆర్ సర్కార్ ఆవిష్కరించడం జరిగింది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- సీఐ రజితా రెడ్డి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ**



**చింతలపాలెం, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** : భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. చింతలపాలెం, దొండపాడు సహా పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చింతలపాలెం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ రజితా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ కొనియాడా రు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందిన ప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం కృషి చేయాల ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భూపాల్ రెడ్డి, మండల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎస్సై బాబు



**మఠంపల్లి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం హనుమంతుల గూడెం గ్రామంలో, ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకొని గ్రామంలో,మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరాన్ని ఎస్ఐ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం,రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు.బడుగు బలహీనర్గాల జీవితాల్లో వెలుగులు నింపడానికి, అంబేద్కర్ తన జీవితాన్నే, త్యాగం చేశారు.అలాంటి మహనీయుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని,యువత జీవితంలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ యూత్ సభ్యులు,కొత్తపల్లి ప్రభాకర్,గోపి,నరసింహ,రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు బారెడ్డి నరసింహ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి,కర్నాకర్ రెడ్డి, కర్ల సైదిరెడ్డి, నర్సిరెడ్డి, సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి,తురక నరసింహరావు, గ్రామ యువకులు,తదితరుల పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు



**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**పీడిత వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలోని భువనగిరి - మోత్కూర్ మెయిన్ రోడ్డు వద్ద అంబేద్కర్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మార్పియస్, ఓసీ, ఎస్సీ, ఎస్టీ,బీసి మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు - ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు.ఈ కార్యక్రమం లోఎమ్మార్పియస్ ఓసీ ఎస్సీ ఎస్టీ బీసి మైనార్టీ సంఘాల నాయకులు ఎమ్మార్పియస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**కోదాడ టౌన్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని కోదాడ మండల పరిధిలోని అల్వాలాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నీ ఆర్.ఎం.పి కందుల శ్రీకాంత్, మద్దెల వీరబాబు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా గ్రామంలోని ప్రైమరి స్కూల్ నందు ఏర్పాటుచేసిన వైద్య శిబిరానికి కోదాడ పట్టణ ప్రముఖ చెవి, ముక్కు, గొంతు, మెడ తల వైద్య నిపుణులు డాక్టర్ బివిఎస్ ప్రసాద్ శ్రీలక్ష్మి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి కంటి పరీక్షలు చేయించి వారికి అవసరం ఉన్నవారికి ఉచితంగా శుక్లాల ఆపరేషన్ లు చేస్తామని చెప్పారు. కార్యక్రమం లో బద్రిశెట్టి వెంకటనారాయణ, పోతురాజు శ్రీనివాసరావు, గడ్డం భిక్షం, గోసు సుధాకర్, చింతల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి**

**కోదాడ టౌన్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** కోదాడ,స్థానిక ఎమ్మెస్ కళాశాలలో అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క్) ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పాలిటెక్నిక్,టీఎస్ఆర్జెసి ఎంట్రెన్స్ శిక్షణ కేంద్రంలో ఘనంగా భారతరత్న,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగ రెడ్డి,తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు రాయపూడి వెంకటేశ్వరరావు, ఆస్క్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్గూరి దుర్గయ్య హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వంతో పాటు సాంఘిక,ఆర్థిక,రాజకీయ సమ న్యాయం ఉండాలని తన జీవితాన్ని అంకితం చేసిన రాజ్యాంగ రూపకర్త,భారతరత్న డా,బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి మా వినమ్ర పూర్వక నివాళులు తెలియజేస్తూ విద్యార్థినీ,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను చేరుకొని ఈ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు రాయపూడి చిన్ని మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం నిర్మూలనకి అక్షరమనే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు,బహుముఖ ప్రజ్ఞాశాలి న్యాయ,సామాజిక,ఆర్థిక,ఆధ్యాత్మిక,తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి రాజకీయ,ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్




బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కృషి చేయాలని కోరారు.ఆస్క్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్గూరి దుర్గయ్య మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా నిరాశ నిస్పృహల్లో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలకు ఆత్మగౌరవం,ఆత్మవిశ్వాసం కలిగించి దేశ ప్రజలందరికీ జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని,ఈ అట్టడుగు వర్గాల నుండి అభివృద్ధి చెందిన అందరూ పే బ్యాక్ టు సొసైటీ ద్వారా దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు,పోలీస్ కానిస్టేబుల్ కుర్రి నాగరాజు,కోర్స్ కో-ఆర్డినేటర్ గంధం బుచ్చారావు,గౌరవ సలహాదారులు నందిపాటి సైదులు,ఫ్యాకల్టీ చెరుకుపల్లి కిరణ్,కన్నయ్య,షరీఫ్,గిరి ప్రసాద్,మీసాల రవి,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం



**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)** ఏప్రిల్ 14 సోమవారం అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా ఆత్మకూర్ ఎం అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్ప దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...



**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)** నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సోమవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రవ ంలో నేతాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీక్రిష్ణ యువజన మండలి సభ్యులు మొలుగురి కరుణాకర్ బూడిద శేఖర్ ఎలగందుల మహేష్ గుండెగాని కిరణ్ గడ్డం గణేష్ రంగ శ్రీకాంత్ గుండెగాని వినయ్ మాద నరేష్ ఎలిమినేటి మహేష్ కందడి మధు ఎలగందుల సాయి దిగోజు భరత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**హాలియా,ఏప్రిల్14(ప్రజా జ్యోతి):** రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.సోమవారం హాలియా పట్టణంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలవ ాలల ు నివాళులర్పించారు.పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయంగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర,లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని పేర్కొన్నారు.దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.కార్యక్రమంలో మండల తహసిల్దార్ రఘు,పట ్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, పిల్లి ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను చందర్ రెడ్డి,ప్రసాద్ నాయక్,చేరుపల్లి ముత్యాలు,గడ్డం రమణయ్య, బాబుథీన్,నకిరేకంటి సైదులు మాదిగ,బూడిద విజయ్,పల్ రెడ్డి సత్య నారాయణ రెడ్డి,సోమ శేఖర్, రంజిత్,అ న్వరుద్దీన్,పేర్ల బాలు, నాగేష్,పోలే మధు,అనుముల అంజి,విన య్,మురళి,సర్దార్ నాయక్,యేసు రాజు,గార్లపాటి గోవర్ధన్,మధు,గార్లపాటి శేఖర్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి):**పట్టణంలోని టీఎన్జీవో కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు అధ్యక్షులు గడ్డం చిరంజీవి, కార్యదర్శి పద్మ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, సత్యనారాయణ, విక్రమ్, పులి శ్రీను, మహేష్, అక్షయ్, సరిత, గీత, మహేశ్వరి పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు





**నిడమనూరు,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** నిడమనూరు మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడివో కార్యాలయం,దళిత సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిడమానూరు ఎంపిడివో భువనగిరి రమేష్ మాట్లాడుతూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళితుల అభ్యున్నతి కొరకు అంబేద్కర్ తన జీవితాంతం కృషి చేశారని, బడుగు బలహీన వర్గాలు సమాజంలో ఉన్నతంగా ఎదగాలని కలలు కన్నాడని, చిన్నతనం నుంచి అనేక అవమానాలు ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి నేడు ప్రపంచం గర్వించదగ్గ స్థాయికి ఆయన కీర్తి ప్రతిష్టలు పెరిగాయని అన్నారు. మనుషులంతా సమానమేనని, సమాజంలో తారతమ్యాలు లేకుండా జనాభా నిష్పత్తి ప్రకారం అందరికీ అన్ని సమాన అవకాశాలు రావాలని ఆయన పోరాటాలు చేశారని అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక జ్ఞానాన్ని సంపాదించిన మేధావులలో చోటు సంపాదించుకొని భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించడంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కొని పూర్తి చేశాడన్నారు. జ్ఞానం ఎవరి సొత్తు కాదని నిరూపించి అది చదువుతోటే సాధ్యమవుతుంది అన్నారు.ఆయన సేవలను కొనియాడారు.అందరికీ ఉచిత విద్య కావాలని ఆయన పోరాడారు . ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజిరెడ్డి, సందీప్, అనిల్, సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ శశాంక్ , సైదులు,కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, ఎంఆర్పీఎస్ జిల్లా కాదర్యదర్శి బొజ్జ చిన్న మాదిగ, టిడిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు పోలే రవి,సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ పుల్లయ్య, బీసీ సంఘం నాయకులు కోమటి వెంకన్న సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురవయ్య, తోటపల్లి బాలనారాయణ, కొంచెం శేఖర్, కత్తుల నాగరాజు, బొజ్జ నాగయ్య,బొజ్జ శేఖర్, పేలపూడి కోటయ్య, ఉప్పునూరి కిరణ్, భాష్పాక సైదులు, భాష్పాక రాము, ఒగ్గు రాములు, వెంకన్న,బిజిలి బిక్షం,ముత్యాలు, అంజి,తదితరులు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- తిరుమలగిరి సాగర్ మండల తాసిల్దార్ అనిల్ కుమార్**



**తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల తాసిల్దార్ అనిల్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో అంబేద్కర్ వాది జంగాల నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల సామాజిక ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న, రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఏఎస్ఐ యాదగిరి, మండల గిర్దవర్ లక్ష్మీకాంత్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, నాయకులు జంగాల సైదులు, గీత, వెంకట రాములు, అనంతరాములు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పవన్, నగేష్, మీసాల వెంకటేశ్వర్లు, రఘు, నవీన్, మహేష్, జస్వంత్, వంశీ, జక్కల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా లో నారాయణ ఒలంపియాడ్ స్కూల్ ప్రారంభం



**- చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకై నారాయణ ఒలంపియాడ్ స్కూల్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):**మహానగరాలకు మాత్రమే పరిమితమైన నారాయణ ఒలంపియాడ్ విద్యను సూర్యాపేట జిల్లా ప్రజలకు చేరువ చేసేందుకు తల్లిదండ్రుల కోరిక మేరకు నారాయణ ఒలంపియాడ్ ప్రారంభించడం జరిగిందని నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి డీజీఎం వెంకటరమణారెడ్డి,ఏజీఎం గుత్తి కొండ రమేష్ రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన నారాయణ ఒలంపియాడ్ పాఠశాలను సోమవారం ఘనంగా ప్రారంభించి మాట్లాడారు.చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు నారాయణ విద్యాసంస్థల్లో మాత్రమే సాధ్యమవుతుందన్నారు.తల్లిద ండ్రులు,పిల్లలు కానీ ప్రతి కలను సహకారం చేయడంలో నారాయణ విద్యాసంస్థలు ముందు వరుసలో ఉంటాయన్నారు.అలాంటి కలల సాకారానికి నారాయణ ఒలంపియాడ్ పాఠశాల దోహదపడుతుందన్నారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు మేధ అభివృద్ధికి నారాయణ ఒలంపియాడ్ స్కూల్ సేవలను సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఇటీవల డిప్యూటీ కలెక్టర్ గా నియమించబడిన మనోజ్ కుమార్ ఆర్%డ% డి.హెడ్ అనిల్, ప్రిన్సిపాల్స్ పుష్పలత, శ్వేత ఏవో రహీముద్దీన్, సివిల్ కాంట్రాక్టర్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి...

**హాలియా,ఏప్రిల్14(ప్రజా జ్యోతి) :** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని మొదటి వార్డు ఇబ్రహీంపేటలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు.రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ అక్బర్ ఖాన్,మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్,పేరూరు గోవిందు, యశ్వంత్,కొండల్,గోపి,సైదులు, శివ సాయి,సైదులు,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

### ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### డీసీపీ ఆకాంక్ష్ యాదవ్







### మైనారిటీ యువ నాయకులు ఇల్యాస్ మొహమ్మద్

**భువనగిరి,ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా,నిర్వహించిన ర్యాలీ ని ప్రారంభించి అనంతరం,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్. హనుమంత రావు,ప్రభుత్వ విప్ ఆలేరు,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిమరియు యాదాద్రి,డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ తో కలిసి,అంబేద్కర్ విగ్రహానికి పూలదండ,వేసి ఘనంగా నివాళు లర్పించడంజరిగింది.ఈసందర్భంగా,వారు మాట్లాడుతూ డా,బీఆర్ అంబేద్కర్ అంటరాని వారుగా పరిగణించబడే పేద కుటుం బంలో పుట్టినా ఎదురు చూపులు,కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు.సాంఘిక పరమైన ఆర్థికపరమైన,అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారని,అదే విధంగా ప్రపంచం లోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని భారత దేశానికి అందించారని అన్నారు.ఉన్నతాధికార హోదాలు,ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించ డానికి, చట్టం,ముందు అందరూసమానులేనని చాటడానికి,అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు.తర తరాలుగా,మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగామహిళలను విచక్షణకు అవమానాలకు, అన్యాయానికి అత్యాచా రాలకు,గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటం చేసిన ఘనుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన లో ఎస్సి,ఎస్టీ,బీసీ మైనారిటీ లు సంతోషం గా ఉన్నారని తెలిపారు.అలాగే బాబా సాహెబ్ అంబేద్కర్ కృషితో అన్ని కులాల వర్గాల వారు లాభ పడ్డారని తెలిపారు ఆయన ఆశయ సాధన కొరకు అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని పిలునిచ్చారు.ఈ కార్యక్రమం లో పీసీసీ కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్,బర్రె జహంగీర్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇల్యాస్ మొహమ్మద్,ఈరపాక నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న ఆలేరులో జరుగు పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి




**రాజాపేట, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)** ఈనెల 24న ఆలేరులోని వైయస్సార్ గార్డెన్లో జరుగు పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పాల రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నర్సింహులు తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి కోరారు సోమవారం నాడు రాజాపేట రఘునాథపురం బొందుగుల లో పాల రైతులతో కలిసి కరపత్రం విడుదల చేసి రైతులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దక్షిణాదిమంది కుటుంబాలు పాల ఉత్పత్తిలో పాల్గొంటున్నాయని అన్నారు వ్యవసాయం తర్వాత రెండవ ప్రధాన ఆధారంగా పాల ఉత్పత్తి ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు పా రైతులకు ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదని అన్నారు రైతులకు ఇవ్వవలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు లీటరుకు ఐదు రూపాయలు ప్రోత్సాహక మును వెంటనే రైతులకు ఖాతాలో ఇవ్వాలని అన్నారు అనేక రైతు సమస్యల పైన ఈనెల 24న ఆలేరులో జరిగే సదస్సులో చర్చించి కార్యక్రమాన్ని రూపొందించనున్నట్లు వారు అన్నారు ఈ కార్యక్రమంలో రాజాపేట సొసైటీ చైర్మన సందిల భాస్కర్ రమేష్ పల్లె సంతోష్ పాల సంఘం సొసైటీ చైర్మన్లు పాల రైతులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**మల్లేపల్లి,ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా నేడు కొండమల్లేపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి సేవలను కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు. ✓అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ గారు చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడాం ✓.✓తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ గారి రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. ✓మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తోందని చెప్పారు.✓డాక్టర్ అంబేద్కర్ గారి పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.✓బాబాసాహెబ్ గారి స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్



కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, టీపీసీసీ సభ్యులు మరియు రైతు సహకార సంఘం చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,సింగల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్,మాజీ ఎంపీటీసీ లాలు నాయక్, వస్కుల బక్కలయ్య,నారాయణ, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ సంఘం నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరాటే లో తుంగతుర్తి విద్యార్థుల ప్రతిభ



**తుంగతుర్తి, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి):** కరాటేలో వివిధ విభాగాల్లో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసాపత్రాలు అందుకున్నట్లు కరాటే మాస్టర్ బొంకూరు అరుణ తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మండల కేంద్రానికి చెందిన గుండాల సాత్విక, మెంతబోయిన లాస్య, చింతకుంట్ల సహస్ర. గోల్డ్ మెడల్స్ సాధించారని పటాస్ విభాగంలో మెంత బోయిన అభినవ్, తేజ్,.గోల్డ్ మెడల్ పటాస్ విభాగంలో, మందుల మనుచంద్, పులుసు సంతోష్ కుమార్ సిల్వర్ మెడల్స్ పటాస్ విభాగంలో సిల్వర్ మెడల్ ఫైటింగ్ విభాగంలో జటంగి సుశాంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ఈ మేరకు వారిని పలువురు అభినందనలు తెలియజేశారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**భువనగిరి,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి,పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం హైదరాబాద్ చౌరస్తా,నుండి నిర్వహిం చిన ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,చాలా గొప్పగా భారత రాజ్యాంగాన్ని రచించారని ఈరోజు రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బీజేపీ మనువాదులు చేస్తున్నారని మనం అంత ఒక్కటై బీజేపీ ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్,చైర్మన్ ఎన్న బోయిన ఆంజనేయులు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ మరియ,మండల అధ్యక్షులు,ఏవి కిరణ్ కుమార్ జనగాం,పాండు బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ,శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ నాయకులు శేక్ మజహర్ అంజాద్,రహీం,అమీర్ అలీ సయ్యద్ ఆమెర్ సుభాష్ నాగారం సూరజ్.తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డా బి అర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**చిట్యాల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం ఉరుమడ్ల, ఎలికట్టే,పెద్ద కాపర్తి,వెలిమినేడు గ్రామల లో బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన అంబేద్కర్ భారతదేశ సమాజానికి ఆయన చూపించిన మార్గం ఆదర్శమైనధి దేశంలో అసమానతలు లేని సమాజం కోసం పాటుపడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొనియాడరు.ఈ కార్యక్రమంలో ఏనుగు రఘుమా రెడ్డి,మాజీ ఎంసీ చైర్మన్ కాటన్ వెంకన్న,మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,కోనేటి యాదగిరి,అంతటి పారిజాత నరసింహ గౌడ్,కాటం సత్తయ్య,పల్లపు బుద్ధుడు,చెరుకు సైదులు,తదితరులు పాలుగొన్నారు.

# నడిగూడెం వాసికి అంబేద్కర్ జాతీయ సేవ రత్న పురస్కారం



**నడిగూడెం, ఏప్రిల్ 14 ,ప్రజా జ్యోతి:** నడిగూడెం కు చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య (గోపి ) సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట లో అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ సేవా రత్న పురస్కారం పొందారు. ఈ సందర్భంగా గోపయ్య స్థానిక విలేకరులతో మాట్లాడ ుతూ తాను గత రెండు సంవత్సరాలనుండి స్వచ్ఛందంగా చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రను గుర్తించి ఈ జాతీయ స్థాయి పురస్కారం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ పేరిట అవార్డు తీసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదైన నడిగూడెం చిన్నారి

**నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** నడిగూడెం గ్రామ పూజారి వారణాసి మురళీ మోహన శర్మ మనవరాలు లక్ష్మీనారాయణ, ప్రవంతిల కుమార్తె అవిజ్ఞ అరుదైన రికార్డు సాధించారు. రవీంద్రభారతిలో ఈ నెల 12న నిర్వహించిన అన్నమాచార్య కీర్తనల ప్రదర్శనలో 108 పాటలను 18 నిమిషాల్లో ప్రదర్శించిన పోటీల్లో పాల్గొని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందారు. అరుదైన రికార్డు సాధించిన చిన్నారి అవిజ్ఞ ను పలువురు అభినందించారు. తన ప్రదర్శన గాను సర్టిఫికెట్ మెమొంటోను నిర్వాహకులు నుంచి అందుకున్నారు. గతంలో రవీంద్రభారతిలో అన్నమాచార్య జయంతి ఇతర కార్యక్రమాల్లో అవిఘ్న పాల్గొని తన ప్రదర్శనలు ఇచ్చారు. ప్రస్తుతం మూడవ తరగతి చదువుతున్న అవిజ్ఞ తన ప్రదర్శనతో ఆకట్టుకుంటుంది.



## రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోగలరు

### - ఎంపీడీవో సరోజ

**గరిడేపల్లి,ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):**నిరుద్యోగ యువతి, యువకులు రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఆర్ సరోజ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆమె దరఖాస్తు ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు.ఆమె మాట్లాడుతూ పథకంలో అంద ుబాటులో ఉన్న యూనిట్లపై అవగాహన పెంచుకుని దరఖాస్తు చేసుకో వాలన్నా రు.ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే సమయంలో వివరాలు సక్రమంగా చూసుకోవ ాలన్నా రు.అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ వద్ద సమర్పించాలని సూచించారు. సంబంధిత సిబ్బంది దరఖాస్తుల వివరాలను కులాల వారీగా రిజిస్ట్రార్లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకు 1300 ల దరఖాస్తులు అందాయని, ఇంకా మిగిలన వాళ్ళు సద్వినియోగం చేసుకోవాల న్నారు.అలాగే దరఖాస్తు గడువు ఈనెల 24 వరకు మరో పది రోజులు పొడిగించినట్లు ఆమె తెలిపారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం
### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి

**గరిడేపల్లి,ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):**అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ 134 జయంతి వేడుకలను ఎంపీడీవో సరోజ తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సూచించిన మార్గంలో నడుద్దామని, దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సరోజ,ఎంపీఓ వీరయ్య వర్మ, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్,ఏపీఓ సురేష్, ఆఫీస్ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# రక్తదాన శిబిరం అభినందనీయం ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 14, ( ప్రజా జ్యోతి):** రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్( ప్రెస్ క్లబ్) ,కేయంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్ ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని సోమవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో రక్తం కొరత ఉండి చాలామంది రోగులు ఇబ్బందులు పడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సరైన సమయంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి తరుణంలో కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ మరియు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్ ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 52 మందితో రక్తాన్ని సేకరించడం అభినందనీయమన్నారు .యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అన్ని దానాలలోకెల్లా రక్తదానం ముఖ్యమైనదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు . రక్తదానం చేసిన యువకులను ఆయన ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో కలిసి సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, ఎం ఏ సిరాజ్ ఖాన్, కేసాని లింగారెడ్డి ,పసునూరి యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన రెడ్డి ,వైస్ మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు ,మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్ గౌడ్ , రాములు, లాలూ నాయక్, నాయకులు మాడుగుల యాదగిరి, శ్రీనివాస్ యాదవ్, మంటిపల్లి యాదయ్య, ఎంఏ కైసర్ ఖాన్, వాస్కుల బక్కలాయ, పిల్లి రామస్వామి, కొణిదల వెంకటయ్య, భూతరాజు ఆంజనేయులు, బూతురాజ్ సైదులు , కుంభం గిరి, దండు రవి, గణేష్ ,శివా నాయక్, బక్కలయ, గోపి రక్తదాన శిబిరంలో రక్తాన్ని సేకరించిన దేవరకొండ ప్రభుత్వ వైద్యశాల వైద్యులు మరియు సిబ్బంది డాక్టర్ ఆంజనేయులు చారి రఫీ రాము కవిత కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- **మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**
- **అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**
- **ఏఎంసి చైర్ పర్సన్ తిరుపతమ్మ సుదీర్**



**నడిగూడెం, ఏప్రిల్ 14 ,ప్రజా జ్యోతి:** మండల వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి, ఎమ్మెస్ఎఫ్,ఎంఈఎఫ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ తిరుపతమ్మ సుదీర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచ మేధావి,గొప్ప దార్శనికుడు, భారతదేశ దిక్సూచి, అందరివాడైన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.రత్నవరంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడారు. స్థానిక గురుకుల పాఠశాలలో అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖల వారు చేయించాల నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ అజయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్,నాయకులు పాల్గొన్నారు.

# భావితరాలకు ఆదర్శప్రాయుడు బిఆర్.అంబేద్కర్

### ప్రపంచం గర్వించదగ్గ మేధావి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

**గరిడేపల్లి,ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** భావితరాలకు ఆదర్శప్రాయుడు,ప్రపంచం గర్వించదగ్గ మేధావి బిఆర్.అంబేద్కర్ అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి కొనియా డార ు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు రాయిని గూడెం గ్రామాల్లో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు హాజరయ్యారు. రాయిని గూడెం అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలను ఆవిష్కరించి ,పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవభారత నిర్మాణ ంలో డా. బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు.ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని తెలిపారు.మాదిగ జాతి సోదరుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణ ఒకవైపు,బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు బీసీ కులగణన మరోవైపు నిర్వహించి సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఉత్తమ్ కుమార్ రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయమైన సన్న బియ్యం



కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.సంచల నాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటూ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అల్లం ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ కటికం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, గుండు రామంజి,బాల్తూరి సందీప్, పాకాల పరమేష్,షేక్ చాంద్మియా, మాజీ సర్పంచ్ కడప దేవదానం, పలువురు ప్రముఖ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి

**పెన్ పహాడ్ మండలం ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత 134వ జయంతిని పునస్కరించుకొని జయంతి ఉత్సవాన్ని దూ పహాడు గ్రామంలో నిర్వహించడం. జరిగింది. ఈ కార్యక్రమానికి పెన్ పహాడ్ మండల ఎస్సై. గోపికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ నాయకులు. ఎడవెల్లి మధుబాబు కత్తి ఉపేందర్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత కష్టపలితంగానే ఈరోజు మనకు ఓటు హక్కు వచ్చింది. ఆ ఓటును వినియోగించుకొని రాజ్యం ఏలే దారిలో పయని ంచాలని ప్రతి ఒక్కరు కూడా ఈరోజు మహనీయునికి నివాళులర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు. గుగ్గిల ప్రేమ్ కుమార్. రణపంగ శ్రవణ్. చంద్రశేఖర్ జిల్లా శ్రీను మాతంగి అరవిందు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు



# మంజునాథ కిడ్స్ అండ్ మెన్స్ వేర్ ప్రారంభం






## - ప్రతి కొనుగోలు పై 20% డిస్కౌంట్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):**నిత్యం నూతన వెరైటీలతో సరికొత్త డిజైన్లతో మంజునాథ కిడ్స్ అండ్ మెన్స్ వేర్ ను ప్రారంభించినట్లు జిల్లా క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్,నిర్వాహకులు దూదిగామ వెంకన్నలు తెలిపారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన మంజునాథ కిడ్స్ అండ్ మెన్స్ వేర్ బట్టల దుకాణాన్ని తన తండ్రి దూదిగామ సత్తయ్య చేతుల మీదుగా ప్రారంభింపజేసే మాట్లాడారు.మహానగరాలకు వెళ్లే పని లేకుండా అక్కడ లభించే అన్ని రకాల డిజైన్లతో సరికొత్త చిన్నారుల బట్టలతోపాటు,పెద్దలు మెచ్చే జీన్స్,కాటన్ షర్ట్స్,టీషర్ట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.ప్రతి కొనుగోలుపై 20% రాయితిని అందిస్తున్నామని పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ దుకాణాన్ని ఆదరించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మంజుల,మల్లమ్మ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పోర్టలు, రైతు నేస్తం ప్రారంభాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షిస్తున్న రైతులు



**మఠంపల్లి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల కేంద్రంలోరైతు వేదిక నందు ప్రత్యేక రైతు వేస్తం కార్యక్రమంలో భాగాంగా మొదటగా చిరు ధాన్యాల సాగు మరియు వీటి ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తుల తయరిపై ప్రముఖ శాస్త్రవేత్త అనిత కుమారి శిక్షణ కార్యక్రమం,వేసవిలో కూరగాయల సాగు గురించి, కూరగాయల శాస్త్రవేత్త ప్రీతం గౌడ్ శిక్షణా కార్యక్రమం,ప్రతి గ్రామంలో ప్రతి గ్రామంలో నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి గురించి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రసంగం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే భూ భారతి ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ద్వారా స్థానిక మఠంపల్లి, పెదవీడు,వర్ధాపురం క్లస్టర్ల ఏఈఓ ల ఆధ్వర్యంలో రైతులు పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రావ్య, సునీత,రమ్య, పిఏసి వైస్ చైర్మన్ బానోతు బాబు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు, మాజీ జెడ్పిటిసి సింగారపు అరుణా సైదులు, మాజీ సర్పంచ్లు సక్రు నాయక్, పిచ్చిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు నాగు నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## - మాదిగల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**కోదాడ టౌన్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర బండ పాలెం స్థానిక రెండో వార్డ్, నాలుగో వార్డు లలో అంబేద్కర్ యూత్, మాదిగల ఆధ్వర్యంలో భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాతకాలనీ కొత్త కాలనీలలో అంబేద్కర్ చిత్రపటానికి అంబేద్కర్ యూత్ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతోపాటు సాంఘిక,ఆర్థిక,రాజకీయ సమ న్యాయం ఉండాలని తన జీవితాన్ని అంకితం చేసిన రాజ్యాంగ రూపకర్త,భారతరత్న డా.బీఆర్.అంబేద్కర్ అని కొనియాడారు, యువత అంబేద్కర్ ఆశయాలను సాధించిన నాడే మనం ఆయనకు ఇచ్చే ఘన నివ్వాలని తెలిపారు, అలాగే త్వరలో కొత్త కాలనీ పాత కాలనీలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తీసుకువచ్చిన విగ్రహాలను తమ్మర గ్రామములో పెద్ద ఎత్తున బైకు ర్యాలీలతో డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు ఊరేగింపులో పెద్ద ఎత్తున యువత



మహిళలు జై భీమ్ నినాదాలతో నీలిమి జెండాలను చేత భూని కదం తొక్కారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ యూత్ సభ్యులు మహిళలు యువతి, యువకులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు అనంతరం పాత కాలనీలో కొత్త కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఊరూరా... ఘనంగా మహనీయులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)** మహనీయులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఊరూరా అంగ రంగ వైభవంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పువ్వుల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తన జీవితాంతం సామాజిక సమానత్వం కోసం, కుల నిర్మూలన కోసం పోరాడిన యోధుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. మహనీయుడి బాటలో మనమంతా ప్రయనించ్చి నేటికీ కొనసాగుతున్న కులరక్కసిని కూకటివేళ్లతో పెకళించటానికి అందరం ఐక్యంగా కలిసి పోరాడుదామని పిలుపునిచ్చారు. హైందవం ఉన్నంత కాలం కులవ్యవస్థ, అస్పృశ్యత ఉండి తీరుతాయని దాని ఉక్కుపిడికి నుంచి బయటపడినప్పుడు మాత్రమే దళితులు విముక్తి చెందుతారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పారని వారి స్ఫూర్తితో మనువాదాన్ని, మతోన్మాదాన్ని వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన



సంఘలు వివిధ రాజకీయ నాయకులు అంబెడ్కర్ వాదులు విద్యావంతులు మేధావులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయికల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**భువనగిరి,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)** తాజ్ పూర్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకల్ని గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సామాజికవేత్త, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు, డా,రాయకల శ్రీనివాస్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అనంతరం పండ్లు, చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంపిణీ చేసి భారత రాజ్యాంగ నిర్మాత, అంబేద్కర్ గొప్పతనాన్ని, వివరిస్తూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని భారత దేశ ప్రతి పౌరుడు వారి అడుగుజాడల్లో నడవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీడీఓ శ్రీనివాస్ పంచాయితీ సెక్రటరీ వెంకటేష్ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్,తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ భారత జాతి సంపద... స్ఫూర్తి ప్రధాత

## - జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 14,( ప్రజాజ్యోతి ):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేవలం ఒక జాతి కోలానికో మతానికి చెందిన వ్యక్తి కాదని భారతీయుల జాతి సంపద అని అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు. సోమవారం భరతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో జరిగిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావుల్లో అంబేద్కర్ ఒకరిని అన్నారు. కుల, మత,రహిత ఆధునిక భారతదేశ కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారన్నారు. దళితుల పట్ల వివక్ష, అంటరాని తనంపై ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుం దన్నారు. అనగారిన వర్గాల భవిష్యత్తు మారాలంటే చదువు ఒక్కటే ఆయుధం అని బోధించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ కేవలం ఒక జాతి కో ఒక కులానికో ఒక మతానికో చెందినవారు కాదని యావత్ భారత జాతి విలువైన సంపద అని అన్నారు. ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తుల్లో ఆయన కూడా ఒకరని ఆయన చూపిన స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగిస్తూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, వివిధ దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ యూత్ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జన్మదిన వేడుకలు



**చండూరు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):**ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో (చౌరస్తా)వద్ద కురుపాటి గణేష్ అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, కొరిమి ఓంకారము, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చండూరు మండలం, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సుజాఉద్దీన్, చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూ తరాజు ఆంజనేయులు, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు రాధా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సరికొండ ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ సీరియల్ నాయకులు బుషిపాక శంకర్, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షు లు కురుపా టి శ్రీను, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీగల చంద్రశేఖర్, పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**చౌటుప్పల్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం ప్రధాన కూడలిలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల శివాజీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా చింతల శివాజీ మాట్లాడుతూ..అంబేద్కర్ జయంతి భారతరత్న , రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మన దేశంలో పుట్టడం మన అందరి అదృష్టమన్నారు. ప్రపంచంలోని మహనీయుల జాబితాలో అగ్రగణ్యుడుగా అంబేద్కర్ ఉన్నారన్నారు. అంబేద్కర్ ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా సమసమాజ స్థాపనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అల్మాస్ పేట బుచ్చయ్య, భట్టు నర్సింహ, కారోబార్లు మాల్గా వేణు ,గుండబోయిన శ్రీశైలం, హరికృష్ణ, కె.నర్సింహ, లింగోజిగూడెం బిజెపి మాజీ సర్పంచ్ రమణగొని శంకర్, సుర్వి రామయ్య, కుమ్మరి ఇస్తారి పాల్గొన్నారు.

## డా బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు



**చిట్యాల ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి )** బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి నీ చిట్యాల పట్టణంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటు కమిటి చైర్మన్ పోకల దేవదాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నార్కట్ పల్లి సిఐ కైగురి నాగరాజు పాల్గొని డా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రపంచ మేధావుల్లో అంబేద్కర్ ఒకరిని అన్నారు. కుల, మత,రహిత ఆధునిక భారతదేశ కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారన్నారు.దళితుల పట్ల వివక్ష, అంటరాని తనంపై ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుం దన్నారు. అనగారిన వర్గాల భవిష్యత్తు మారాలంటే చదువు ఒక్కటే ఆయుధం అని బోధించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ కేవలం ఒక జాతి కో ఒక కులానికో ఒక మతానికో చెందినవారు కాదని యావత్ భారత జాతి విలువైన సంపద అని అన్నారు. ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తుల్లో ఆయన కూడా ఒకరని ఆయన చూపిన స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగిస్తూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,పట్టణ పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, మాజీ జడ్పిటిసి శేపూరి యాదయ్య,మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, బిజెపి జిల్లా నాయకులు చికీలంమెట్ల అశోక్,ఎంఆర్పిఎస్ జిల్లా నాయకుడు మేడి శంకర్,బోద స్వామి,బెల్లి సత్తయ్య,పాటి మాధవరెడ్డి,ఎస్ కె ఇబ్రహీం,దేశపాక రాజేష్,పాల శివ, జిట్టా చంద్రకాంత్,సిలువేరు శేఖర్, గంగాపురం గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు పాలేవో.. నీళ్లేవో తెలిసింది

**- మళ్లీ కేసీఆరే రావాలని జనం కోరుకుంటున్నారు**

**- బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి**

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**





**చౌటుప్పల్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రజలకు పాలేవో, నీళ్లేవో స్పష్టంగా తెలిసిందని.. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయారో అర్థం చేసుకున్నారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.సోమవారం దామెర లోని ఫంక్షన్ హాల్లో అనంతరం చౌటుప్పల్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల,మున్సిపాలిటీ నారాయణపురం మండలాల రజితోత్సవ సభ సామూహిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ లో జరిగే తెలంగాణ రజితోత్సవ సభ వాల్ పోస్టును ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.. తెలంగాణ ప్రజలు గర్వపడేలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల మన్ననలను పొందిన ప్రభుత్వం కేసీఆర్‌ది అని గుర్తు చేశారు.రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్లు, ఆసరా పెన్షన్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు.తెలంగాణ ప్రజలు గర్వపడేలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల మన్ననలను పొందిన ప్రభుత్వం కేసీఆర్‌ది పేర్కొన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నేటికీ కేసీఆర్ పాలనను ప్రజలు మర్చిపోలేక పోతున్నారని, మరో మారు కేసీఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు గ్రామాల నుంచి వందలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, చౌటుప్పల్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, చిన్నం బాలరాజు, అల్మాస్ పేట క్రిష్టయ్య,రిక్కల సత్తిరెడ్డి, నర్రి నరసింహ,కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి,వెల్వర్తి యాదయ్య, సుర్వి మల్లేష్ గౌడ్, దోనూరి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రను మలిచిన నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**- సమానత్వం కోసం పోరాడటం అంబేద్కర్ నైజం..**

**- రాజ్యాంగంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తాయి..**

**- రాజ్యాంగం రచన కాలం 2 సం:రాల 11నెలల 18 రోజులు**





**నాంపల్లి, ఏప్రిల్,14(ప్రజా జ్యోతి):**ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించి అణగారిన వర్గాల కొరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారిత కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలువురు అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో భారత రాజ్యాంగ రూపశిల్పి, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడారు. ఆయన ఒక సామాజిక సంస్కర్త, భారతీయ న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయ నాయకుడు దేశ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో ఒకరు..డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడిగా ప్రసిద్ధి చెందారు.భారత రాజ్యాంగాన్ని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు నిర్విరామంగా రచించారు. జ్ఞానం, సమానత్వం, స్వేచ్ఛ విలువల కోసం తన బ్రతుకంతా పోరాడాడు. వీటి కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశాడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి అసాధారణంగా జీవించి అసమాన్యంగా భారతదేశ చరిత్రను మలిచిన నేత అంబేద్కర్.. అణగారిన వర్గాలకు స్వరమవుతూ, చదువు ద్వారా చైతన్యాన్ని, రాజ్యాంగం ద్వారా హక్కులను, బౌద్ధ ధర్మం ద్వారా మానవత్వాన్ని అందించిన మహానుభావుడు. నన్ను దూషించిన వారిని మరచిపోతాను, కానీ నన్ను నమ్మిన వారిని ఎప్పటికీ మర్చిపోను.. విద్య లేకపోతే స్వేచ్ఛ కలగదు. స్వేచ్ఛ లేకపోతే, అభివృద్ధి ఉండదు. ప్రతి వ్యక్తి ముందు సమానత్వం ఉండాలి,అదే నిజమైన ప్రజాస్వామ్యమన్నారు. అణగారిన బ్రతుకులను ఆకాశానికి ఎగసేలా చేసిన శక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్...అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**హాలియా,ఏప్రిల్14 (ప్రజా జ్యోతి)** బాబాసాహెబ్ డా "బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మాల మహానాడు నాయకుడు నామ లింగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సోమవారం హాలియా పట్టణంలో జయంతి వేడుకలు పురస్కరించుకొని బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తాహసిల్దార్ రఘు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో వివక్షత అంటరానితనం కుల నిర్మూలన సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చకిలం రామారావు,మాజీ ఎంపీటీసీ జంగయ్య,మోటమర్రి వెంకటేశ్వర్లు,రెడ్డిమల్ల సురేష్,బుచ్చయ్య,మోటమర్రి సురేందర్,నామ సూర్య కుమార్, ఎమ్మార్పీఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్, నంద్యాల ఎలిషా రావు,మీసాల వెంకటేశ్వర్లు,సత్రశాల కోటయ్య, జంగాల మధు,జక్కల కిరణ్, కొండలు,నగేష్,వెంకటయ్య, సైదులు,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# సర్వేల్ గురుకుల విద్యార్థులు రాష్ట్రానికే గుర్తింపు తేవాలి

**పూర్వ విద్యార్థి, టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం**






**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి) :** సర్వేల్ గురుకుల విద్యార్థులు తెలంగాణ రాష్ట్రానికే పేరు ప్రఖ్యాతులు తేవాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, సర్వేల్ గురుకుల పూర్వ విద్యార్థి బుర్ర వెంకటేశం అన్నారు. సోమవారం సర్వేలు గురుకుల పాఠశాలను బుర్ర వెంకటేశంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు పాల్వాయి రజని, అమీరుల్లా ఖాన్, రామ్మోహన్ రావులు సందర్శించారు. తాను చదువుకున్న పాఠశాలను పూర్తిగా తిరిగి చూశారు. తాను విద్యార్థిగా ఉన్న సమయంలో చదువుకున్న పరిస్థితులను జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా బుర్ర వెంకటేశం మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా చదువు పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. బాగా చదువుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని, తెలంగాణ రాష్ట్రానికి, సర్వేల్ గురుకుల పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బుర్ర వెంకటేశం రచించిన" అమ్మ చేసిన బొమ్మ" అనే పాటపై విద్యార్థులు నృత్య ప్రదర్శన నిర్వహించి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల విద్య లయాల సంస్థ చైర్మన్ రమణ కుమార్, వైస్ చైర్మన్ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏరియా ఆసుపత్రి లో పండ్లు పంపిణీ



**మిర్యాలగూడ, ఏప్రిల్ 14,( ప్రజాజ్యోతి ):** భారత రాజ్యాంగ నిర్మాత, దళితులఆశాజ్యోతి,భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ 134 వ జయంతి సందర్భంగామిర్యాలగూడ పట్టణంలో అణగారిన వర్గాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు, మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ హాస్పటల్ యందు రోగులకు పండ్లు, బ్రెడ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మిర్యాలగూడ దళిత సంఘ నాయకులు 34 వార్డు కాంగ్రెస్ ఇన్చార్జి ఉబ్బపెల్లికాశయ్య, దైద కాశయ్య ,గూడపురి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు పోలగాని వెంకటేష్ గౌడ్, చిన్నపంగా శ్రవణ్, ఆర్కే, దైద శ్రీను, శివమణి, మురళి, సతీష్ గౌడ్, దైద రవికుమార్, మంద శ్రీనివాస్, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి1109 దరఖాస్తులు




**నిడమనూరు, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి శనివారం సాయంత్రం వరకు 662దరఖాస్తులు వచ్చినట్లు నిడమానూరు ఎంపీడీవో భువనగిరి రమేష్ తెలిపారు.సోమవారం ఒక్క రోజే 447 దరఖాస్తులు రాగా ఈ పథకానికి .ఇప్పటివరకు మొత్తం 1109 దరఖాస్తులు వచ్చినట్లు నిడమానూరు ఎంపీడీవో భువనగిరి రమేష్ తెలిపారు.

# భారత జాతి కి స్ఫూర్తి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్

**- జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి.**

**-వాడపల్లి లో నూతనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

**- హాజరైన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్**





**దామరచర్ల, ఏప్రిల్ 14,( ప్రజాజ్యోతి ):**అట్టడుగు కులంలో జన్మించి వెలివాడలో పెరిగి విద్యతో ప్రపంచ మేధావి గా మారిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత జాతికి స్ఫూర్తి అని జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కిరణ్ రెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా వాడపల్లి బస్టాండు ఆవరణంలో అల్ట్రాటెక్ (రాశి )సిమెంట్ సౌజన్యంతో ఎస్సీ యూత్ ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎమ్మెల్సీ డిసిసి శంకర్ నాయక్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ లతో కలిసి హాజరయ్యారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సందర్భంగా దేశానికి ఆ మహనీయుడు అందించిన సేవలను, సమ సమాజ భారత నిర్మాణం కోసం వారు చేసిన అజరామర కృషిని త్యాగాలను గుర్తుచేసి స్మరించుకున్నారు. దళిత బహుజన సబ్బండ కులాలను అన్ని రంగాల్లో అగ్ర కులాలకు ధీటుగా తీర్చిదిద్దాలనే అంబేద్కర్ ఆశయాలను, పోరాట స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలన్నారు. ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా పాలన ప్రగతి పాలనలో నిజం చేసి చూపించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండాగా పెట్టుకునా ్నరని అన్నారు. రైతులకు పండించిన పంటలకు 500 రూపాయలు బోనస్ గా ఇస్తూ దళిత, బీసీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు రాజీవ్ యువవికాస్ వంటి పలు పథకాలను అమల్లో కి తేవడం వెనక అంబేద్కర్ స్ఫూర్తిఇమిడివున్నదన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ 75 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో ప్రజల వద్దకు పాలన తెచ్చి పలు విప్లవాత్మక పథకాలను అమలులోకి తెచ్చి దళిత వర్గాలను ప్రగతిపథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలం గాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని తెలి పారు. ఆ మహనీయుని విగ్రహాన్ని నెలకొల్పడం ఈ వాడపల్లికి అత్యంత ప్రతిష్టాత్మకమని పలువురు ప్రముఖులు అన్నారు. ఈకార్యక్రమ ములో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, కొందూటి సిద్దయ్య, గుండా లక్ష్మి కాంతంగుప్తా, ఎండీ యూసఫ్,గాజుల శ్రీనివాస్, బంటు కిరణ్,కందుల నరసింహరెడ్డి,బత్తుల శ్రీను, దుర్గా, జై బీమ్ యూత్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**చండూరు బిజెపి ఆధ్వర్యంలో...**

**భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్**



**చండూరు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన అక్షరమే ఆయన ఆయుధంఆత్మ విశ్వాసమే ఆయన ఇంధనందేశాభ్యుదయమే ఆయన జీవిత ధ్యేయంగా జీవించిన త్యాగశీలి ప్రజల్లో సమతను, మమతను కాంక్షించి బడుగు బలహీనులకు రాజ్యాంగమై రక్షణనిచ్చిన దేశప్రజల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత, భారత దేశ భాగ్య విధాత, భారతరత్నడా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మునుగోడు నియోజకవర్గంలోని చండూర్ మండలం పుల్లెంల, గుండ్రపల్లి గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించి, ఆయన ఆశయాలను తుంగలో తొక్కిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. బడుగు బలహీన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు సముచిత గౌరవం దక్కేలా చేయడంతో పాటు, ఆయన ఆశయాలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తోంది ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి గౌడ్, బూతరాజు శ్రీహరి, బిజెవైఎమ్ రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు తడకమల్ల శ్రీధర్, సామ వెంకట్ రెడ్డి, కళ్లెం సురేందర్ రెడ్డి, భూతరాజు స్వామి, యువ మోర్చా జిల్లా నాయకులు సోమ శంకర్, నాయకులు పల్లెగోని చంద్రమౌళి, బిజెపి మండల నాయకులు శివర్ల యాదయ్య, చెరుకు లింగయ్య, జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, మాదగోని వెంకన్న, ఇరిగి శివ, ఐతగొని శ్రీనివాస్, గుండెబోయిన దిలీప్, పులిజాల రవీందర్, ముక్కాముల సైదులు, నకిరేకంటి రఘు గౌడ్, బోయపల్లి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.,బీ ఆర్ అంబేద్కర్: సీపీఎం నాయకులు



**చిట్యాల ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా, బీ ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత పాలక ప్రభుత్వాల పై ఉన్నదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల మున్సిపల్ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో సోమవారం నాడు సిపిఎం, కాంగ్రెస్, యం ఆర్ పి యస్, బిజెపి,బి ఆర్ ఎస్,కెవిపియస్ ల ఆధ్వర్యంలో డా, బీ ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.దేశంలో కుల వివక్షకు, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు అంబేద్కర్ అని కొనియాడారు.యం ఆర్ పి యస్ రాష్ట్ర నాయకులు రుద్రవరం లింగస్వామి మాట్లాడుతూ అందరికీ ఓటు హక్కు , మహిళా అభ్యున్నతికి కృషి చేసిన మార్గదర్శి అంబేద్కర్ అందరి వాడని అన్నారు.జయంతిని పురస్కరించుకుని స్వీట్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు నర్సింహా, యాదయ్య,పాలమాకుల అర్జున్,కెవిపియస్ నాయకులు గాదె ఎల్లేష్, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల మహేష్, యం ఆర్ పి యస్ నాయకులు ఎర్రసాని గోపాలు, జోగు ప్రవీణ్, బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు రుద్రవరం యాదయ్య,చొప్పరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత జాతికి స్ఫూర్తి ప్రధాత బి.ఆర్.అంబేద్కర్



**మిర్యాలగూడ,ఏప్రిల్ 14, ( ప్రజాజ్యోతి ):-** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని వై జంక్షన్ వద్ద గల వారి విగ్రహానికి, రైతుబజార్ వద్ద విగ్రహానికి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయములో వారి చిత్రపటానికి పూలు ఉంచి నివాళులు అర్పించి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ దేశానికి ఆ మహనీయుడు అందించిన సేవలను, సమ సమాజ భారత నిర్మాణం కోసం వారు చేసిన అజరామర కృషిని త్యాగాలను గుర్తుచేసి స్మరించుకున్నారు. దళిత బహుజన సబ్బండ కులాలను అన్ని రంగాల్లో అగ్రకులాలకు ధీటుగా తీర్చిదిద్దాలనే అంబేద్కర్ ఆశయాలను గడచిన పదేండ్ల కేసీఆర్ ప్రగతి పాలన నిజం చేసి చూపించారన్నారు. రైతుబంధు, దళిత, బీసీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు పలు పథకాలను కెసిఆర్ నాయకత్వంలో అందించడం వెనక అంబేద్కర్ స్ఫూర్తి ఇమిడివున్నదన్నారు.

75 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో మొట్టమొదటిసారిగా, దళితబంధు వంటి విప్లవాత్మక పథకాలను అమలులోకి తెచ్చి దళిత వర్గాలను ప్రగతిపథంలో నడిపించేందుకు కెసిఆర్ చేసిన కృషి దేశానికే ఆదర్శంగా నిలిచిందని, పదేండ్ల బీఆర్ఎస్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగంగా కొనసాగిందన్నారు. రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని, వారికి కృతజ్ఞతగా తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ తెలంగాణసచివాలయంగా నామకరణంచేసుకున్నామన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన 125 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పి అంబేద్కర్ మహాశయునికి తెలంగాణ సమాజం ఘన నివాళిన ర్పించుకున్నదన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా అత్యధిక సంఖ్యలో రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలను కేసిఆర్ హయాంలో ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమములో అన్నబీమోజు నాగార్జునచారి, ఎండి. మోహసిన్ అలీ, ఎండి.మక్దూమ్ పాషా, ఎండి.షోయబ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, చౌగాని బిక్షంగౌడ్, నంద్యాల శ్రీరాం రెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ, తీరాందాసు విష్ణు, శంకర్ నాయక్, దళిత ఐక్య వేదిక వసుకుల మట్టయ్య, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు దైద శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు దైద సత్యం, పోలెపాక సురేందర్, దైద కిరణ్ కుమార్, దైద శరత్ కుమార్, దైద శ్రీకాంత్, కేసరపు శంకర్, కత్తుల అవినాష్, నందిపాటి నరేష్, ఉబ్బపల్లి శంకర్, దైద పవన్, ధైద వెంకటేష్, ఉబ్బపల్లి రాజ్ కుమార్, రేగుడి ప్రతాప్, దైద సైదులు, మొండికత్తి లింగయ్య, నల్లగంతుల నాగభూషణం, శిరసనగండ్ల ఈశ్వరచారి, మండలోజు సైదాచారి, నాంపల్లి యేసు, లక్ష్మారెడ్డి, పగడాల శేఖర్, మహేష్, మురళి,మహిళలు,యువకులున్నారు.

# రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కరుడా వందనం

**-మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.**

**-ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహానీయులు అంబేద్కర్.**

**-మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి.**

**బహుజన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.**

**-పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ.**

**-అంతరాలు లేని సమాజం కోసం పరితపించి భారత రాజ్యాంగ రూపకల్పన చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేద్కర్.**

**-బిజెపి మండల అధ్యక్షులు భద్రంరాజు కృష్ణ ప్రసాద్.**







**మునగాల ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):-**

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

మునగాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే తత్వం పోరాడే తత్వం లేని చోట బానిసత్వం రాజ్యమేలుతుందని అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆ మహనీయుని ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ పుణ్యం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు సామాజిక కార్యకర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంధం సైదులు, చింతకాయల నాగరాజు, లంజపల్లి శ్రీను గట్టు వెంకన్న అక్కినపల్లి రవి ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో...**

మునగాల మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మునగాల సహకార సంఘ సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి న్యాయకోవిదులు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ పి రామయ్య, కుప్పిరెడ్డి నవీన్ రెడ్డి, లింగంపల్లి నాగబాబు, లింగారెడ్డి, లక్కీ నాయక్, వేట శివాజీ, లంజపల్లి రాజేష్, చిరంజీవి, గడ్డం అజయ్ కుమార్, రోడ్డు శ్రీను ఇతర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో....**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మునగాల మండల బీజేపీ పార్టీ వారి ఆధ్వర్యంలో విగ్రహానికి పూల మాలతో సత్కరించడం జరిగింది. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు భద్రం రాజు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మన భారత జాతి కి వారు చేసిన సేవలను కొనియాడారు ఈ రోజు ప్రతి ఒక్కరు వారి హక్కులను స్వేచ్ఛగా అనుభవిస్తూ ఉన్నారు మహిళలు ఈ రోజు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారు అంటే దానికి కారణం అంబేద్కర్ గారు వారికి రాజ్యాంగంలో ప్రాధాన్యత కల్పించడమే డా,, బి.ఆర్అంబేద్కర్ చేసిన సేవలకు వారికి " భారత రత్న " ఇవ్వడం మన భారతీయుల అందరికి గర్వకారణం వారు బడుగు ,బలహీన ,వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు ఇట్టి కార్యక్రమం లో మండల నాయకులు మండవ సైదులు , మైలరిశెట్టి నాగేశ్వరరావు, రాణబోతు శ్రీనివాసరెడ్డి, కపిల్ రెడ్డి , వేముల వీరబాబు, చిలకమర్తి గోవింద చారి , బాలేబోయిన లక్ష్మణ్ , కొదుమూరి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మండల వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్, సిపిఐ నాయకులు బుర్రి శ్రీరాములు, స్టాలిన్ రెడ్డి ,ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గురువులే మార్గదర్శకులు

### పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**గరిడేపల్లి,ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):**రాయిగా ఉన్న విద్యార్థులను శిల్పాలుగా తీర్చిదిద్దే శక్తి గురువులకు ఉందని నవ భూమి ఎడిటర్ అజీద్ అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982-83 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన గురువులు కఠినంగా వ్యవహరించి,విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పించారని,దీని వల్ల చాలా ఉన్నత స్థానాలకు ఎదిగి,తమ స్కూలుకు,ఉన్న ఊరికి,తల్లితండ్రులకు మంచి పేరు తెచ్చారన్నారు.నేటి విద్యావిధానంలో ఎన్నో మార్పులు వచ్చాయని, సాంకేతిక అభివృద్ధి చెందడం, పల్లెలకు దగ్గరలో కళాశాలలు రావడంతో పల్లెటూర్లలో విద్యావంతులు పెరిగారని, మంచి ఉద్యోగాలను సంపాదించి ఉన్నత శిఖరాలను అందుకుంటున్నార న్నారు.అనంతరం గురువులైన రామినేని సత్యం,వీరారెడ్డి, కృష్ణారెడ్డి(పీఇటీ) వెంకటేశ్వర్లును విద్యార్థులు ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.గురువులు సైతం విద్యార్థులకు శాలువా కప్పి, జ్ఞాపికలను అందజేసి సన్మానించారు.మంగళ వాయిద్యాలు తో నృత్యాలతో డ్యాన్సులతో ఆటపాటలతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయురాల్లు,పూర్వ విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ కరాటే పోటిల్లో ఉత్తమ కరాటే మాస్టర్ అవార్డు అందుకుంటు ఉత్తమ కరాటే మాస్టర్ గా పోతుగంటి శ్రీనివాస్




**నిడమనూరు, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):**ఏప్రిల్ 13న హైదరాబాద్ లోని కూకట్ పల్లి లో జరిగిన 6వ జాతీయ స్థాయి కరాటే పోటిల్లో నిడమనూరు మండలం తుమ్మడం గ్రామానికి చెందిన కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్ ను జాతీయస్థాయి ఉత్తమ కరాటే మాస్టర్ గా ఎంపిక చేసి అవార్డు అందజేశారు,గత ఇరవై ఏండ్లుగా అనేక స్థాయి లో వేలాది మంది ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాల ల్లో చదివే విద్యార్థులకు కరాటే శిక్షణ అందించి వారిని జాతీయ స్థాయి లెవల్లో గోల్డ్ సిల్వర్ బ్రౌంజ్ మెడల్స్ సాధించడం పట్ల ఆయన చేసిన కృషికి ఈ అవార్డు అందించినట్లు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.తనకు ఉత్తమ కరాటే మాస్టర్ అవార్డు రావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ టెక్నికల్ డైరెక్టర్ కంతే సత్యనారాయణ, బూడిద సైదులు చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు.

### అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి





**మఠంపల్లి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగింది.ఇట్టి కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం రఘునాథపాలెం గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.